జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు : 14






2 లో..

### శర్బనాపురంలో దుర్గమ్మ పండుగ వేడుకలు

## పిస్తా హౌస్‌ను ప్రారంభించిన
# మంత్రి కోమటిరెడ్డి

### అన్ని రకాల వెరైటీ పదార్థాలు అందుబాటులో



నల్గొండ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)

సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి కానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పిస్తా హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నలగొండ పట్టణంలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పిస్తా హౌస్ బ్రాంచ్ ను నల్గొండలో కూడా ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను మంత్రి అభినందించారు. పట్టణం లో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, పట్టణ అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంద ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు కోట్లాది రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సూపర్ స్మార్ట్ సిటీ తో పాటు గ్రీన్ సిటీగా చేస్తామని అన్నారు. హైదరాబాద్ కు దీటుగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.
క్లీన్ సిటీగా అభివృద్ధి చేస్తామని

...మిగతా 2లో

2 లో..



### భార్యలకు బదులుగా భర్తల పెత్తనం..!

సర్పంచ్ ఆమెనే,కానీ సీట్లో భర్తే

### మార్చి 31 నాటికి 100 శాతం స్త్రీ నిధి
# రుణాల రికవరీ చేపట్టాలి

2

- వార్డ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా కృషి చేయాలి
- స్త్రీనిధి బకాయిలు వ్యక్తిగతంగా వాడుకుంటే ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తాం
- స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్



2 లో..



### వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కౌన్సిలర్లు పని చేయాలి..!

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని ప్రజా సమస్యల పరిష్కారమేపరమావధిగా పని చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.

# శర్బనాపురంలో దుర్గమ్మ పండుగ వేడుకలు




**ఆలేరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలను గ్రామ సర్పంచ్ మోగల గానీ నరసయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరప్పకు బోనాల సమర్పించారు, పోచమ్మకు నైవేద్యం పెట్టారు. మాతమ్మకు బోనాలు అందించారు. దుర్గమ్మకు బోనాలు పెట్టి బైండ్ల బాల నరసయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఇంటింటికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మౌనిక, వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యలకు బదులుగా భర్తలా పెత్తనం..!

**సర్పంచ్ ఆమెనే,కానీ సీట్లో భర్తే**

**కోదాడ మండలం భీక్య తండలో వివాదం**

**గ్రామస్తులు అగ్రహం**

కోదాడ రూరల్. ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి:
కోదాడ మండలం పరిధిలోని భీక్య తండ గ్రామపంచాయతీలో ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నించే ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భానోతు ఝాన్సీ స్థానంలో, ఆమె భర్త బానోతు బాలాజీ స్వయంగా సర్పంచ్ కుర్చీలో కూర్చొని అధికార విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.అసలు ఏమైంది? భీక్య తండ గ్రామానికి సర్పంచ్‌గా భానోతు ఝాన్సీ ప్రజల ఓట్లతో ఎన్నికయ్యారు. అయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారిక సమావేశాలు, పత్రాలపై సంతకాలు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆమె స్థానంలో భర్త బానోతు బాలాజీ వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సర్పంచ్ కుర్చీలో కూర్చొని, అధికార వ్యవహారాలను తానే చూసుకుంటున్న బాలాజీని ప్రశ్నించగా నా ఇష్టం నేను కూర్చుంటాను. నన్నెవరు ఏం చేసుకోలేరు అంటూ సమాధానం ఇచ్చినట్టు సమాచారం.

**చట్టపరంగా సరైనదేనా?**

గ్రామపంచాయతీ చట్టాల ప్రకారం ప్రజల ఓట్లతో ఎన్నికైన వ్యక్తే అధికారికంగా బాధ్యతలు నిర్వహించాలి. ఇతరులు, ముఖ్యంగా కుటుంబ సభ్యులు, అధికారిక హోదా లేకుండా విధులు నిర్వహించడం చట్ట విరుద్ధం. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ జోక్యం కోరుతున్న గ్రామస్తులు

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణ విచారణ చేపట్టి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఓట్ల విలువను కాపాడాలని, మహిళా ప్రజాప్రతినిధుల స్థానాన్ని గౌరవించాలని వారు కోరుతున్నారు.

మహిళా రిజర్వేషన్ ఉద్దేశ్యానికి విరుద్ధమా?

గ్రామ సర్పంచ్ పదవి మహిళలకు రిజర్వ్ చేయబడిన సందర్భంలో, భర్తల పెత్తనం కొనసాగితే మహిళా సాధికారత లక్ష్యం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.భీక్య తండ ఘటనతో మరోసారి సర్పంచ్ పతి” వ్యవహారం చర్చకు వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అధిపతులు --- కానీ వారి తరపున ఎన్నికైన వ్యక్తులే బాధ్యతలు నిర్వహించాలి అన్నది

# మార్చి 31 నాటికి 100 శాతం స్త్రీ నిధి రుణాల రికవరీ చేపట్టాలి

**వార్డ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా కృషి చేయాలి**

**స్త్రీనిధి బకాయిలు వ్యక్తిగతంగా వాడుకుంటే ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తాం**

**– స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 21,( ప్రజాజ్యోతి ):**

స్త్రీ నిధి రుణాల రికవరీ మార్చి 31 నాటికి 100శాతం పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు కృషి చేయాలని స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ అన్నారు.శనివారం మిర్యాలగూడ మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన శ్రీనిధి రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా ప్రతి ఒక్క మహిళా సంఘానికి అత్యవసరానికి లోన్లు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 200 మంది మహిళా డ్రైవర్లకు, అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టుకున్న మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాలు ఇస్తామని అన్నారు. రికవరీ కల్చర్ లేకపోవడం వల్ల స్త్రీనిధిలో బకాయిలుపెరుగుతున్నాయని అన్నారు. అందరు 100శాతము స్త్రీనిధి రికవరీ ఉండెలా కృషి చేయాలన్నారు . ఏప్రిల్ నుంచి నూతనంగా కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. లోన్ తీసుకొని చనిపోయిన సభ్యులకు కట్టిన అమౌంట్ తిరిగి వాపసు ఇస్తామని తెలియజేశారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరు మీద మార్చి 31 వరకు 100 శాతం రికవరీ చేసి పది లక్షల రూపాయ ల వరకు వారికి ఇన్సూరెన్స్ చెల్లిస్తామని తెలియజేశారు . దీని ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు.సోలార్ సిస్టం, రోడ్ సైడ్ వెండర్లకు కూడా మహిళా సంఘాల రుణము ఇస్తామన్నారు. తీసుకున్న రుణము సక్రమంగా చెల్లిస్తే ఆ సంఘాలకు ఇన్సెంటివ్ కూడా ఇస్తామని తెలియజేశారు. స్త్రీనిధి బకాయివిషయంలో ఎవరైనా వ్యక్తిగతంగా వాడుకున్నట్లయితే వారి పైన ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తామన్నారు.మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్లు ప్రతిరోజు ఒక గంట పాటు మెప్మా కార్యక్రమాల్లోపాల్గొనా లని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో బ్యూటీ పార్లర్సు నిర్వహించేవారు 55 మంది ఉండగా, వారు 70 లక్షల స్త్రీ నిధి రుణము తీసుకున్నారని తెలియజేశారు. బకాయిల వసూలు కోసం వార్డ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ కిచెన్ సెంటర్లు, పెళ్లిళ్లకు పార్కుల వద్ద బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్ ఏర్పాటు చేసేందుకు, క్యాంపు సుందరయ్య పార్క్ దగ్గర వాకర్స్ ఉంటారు కాబట్టి డ్రై ఫ్రూట్స్ అమ్మకాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేసుకుంటే వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మార్చి 31 నాటికి 100శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని, ప్రతి ఇంటికి నోటీస్అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మాట్లాడుతూ స్త్రీ నిధి బకాయిల విషయంలో వార్డు ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి రుణాలు వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ టి జ్ఞానేశ్వరి, డి ఆర్ డి ఏ పి డి శ్రావణ్ కుమార్, స్త్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీలేఖ, మెప్మా టిఎంసి బక్కయ్య, సి ఓ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,సతీష్, శ్రీనిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, ఉమ, వార్డ్ ఆఫీసర్లు,ఆర్పీలు పాల్గొన్నారు.

# వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కౌన్సిలర్లు పని చేయాలి..!

– పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని ప్రజా సమస్యల పరిష్కారమేపరమావధిగా పని చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శనివారం మిర్యాలగూడ పట్టణం లోని 29వ వార్డు నూతన కౌన్సిలర్ షేక్ జావిద్, 43వ వార్డు కౌన్సిలర్‌గా షేక్ షబానా బేగం అయూబ్ లను ఆయనమర్యాదపూర్వకంగా కలిసి,వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరినీ కలుపుకునిసమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటూమిర్యాలగూడ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొని నూతన కౌన్సిలర్లకు అభినందనలు తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన జావిద్, అయూబ్ లు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ,వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పిస్తా హౌస్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

అన్ని రకాల వెరైటీ పదార్థాలు అందుబాటులో

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. పిస్తా హౌస్ వ్యవస్థాపకులు ఈ సందర్భంగా పిస్తా హౌస్ నిర్వాహకులు మాట్లాడుతూ.. వినియోగదారులకు శుభ్రత, నాణ్యత, రుచికరమైన వెరైటీ పదార్థాలతో పాటు ఉత్తమ సేవలను అందిస్తామని తెలిపారు. ప్రత్యేకంగా హైదరాబాద్ శైలి బిర్యానీ, స్వీట్స్, బేకరీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇటికల మంగమ్మ శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, పిస్తా హౌస్ నిర్వాహకులు కొణతం నాగిరెడ్డి, వినయ్ రెడ్డి, మిథున్ రెడ్డి, నవ కిషోర్ రెడ్డి, కొణతం సుధాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి పండుగ బోనాలు



**ఆలేరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్ ఇంట్లో ఎల్లమ్మ తల్లి పండుగ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్ట బంగారం తెచ్చి ఎల్లమ్మ ఆలయంలో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నరేష్, బుగ్గ స్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఎలమందల నర్సయ్యకు ఘన సన్మానం

## 17వ వార్డు అభివృద్ధికి కృషి చేయాలి



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు నుండి కౌన్సిలర్‌గా విజయం సాధించిన ఎలమందల నర్సయ్యను మిత్రమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు మాట్లాడుతూ నర్సయ్య లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భవిష్యత్తులో వార్డు అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు పైడిమర్రి సత్తిబాబు, మందడి రంగారెడ్డి, పోటు రంగారావు, కందిబండ సత్యం,ముత్తినేని సైదయ్య, తాళ్లూరి నరసింహారావు, పాశం నాగిరెడ్డి, కోదాటి నరసింహారావు,నెల్లూరు వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, బాల్ రెడ్డి, రాంబాబు, రవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెరువు గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రకటించారు. దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షునిగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్, అధ్యక్షునిగా సుర్వి చంద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంతటి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సుర్వి రవి గౌడ్, చిరగోని మహేష్ యాదవ్, కార్యదర్శులుగా గుండు లింగస్వామి గౌడ్, ఏర్పుల సురేష్, కోశాధికారులుగా సుర్వి లింగస్వామి గౌడ్, సుర్వి నరేష్ గౌడ్, సురభి హనుమంత్ గౌడ్, మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# సొంతగూటికి కట్టా సతీష్

### పసుపు కండువా కప్పిన సీనియర్ నేతలు

### తెలుగుదేశం పార్టీ తోనే

### అన్ని వర్గాల ప్రజలకు న్యాయం





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ నాయకులు కట్టా సతీష్ ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం తిరిగి తన సొంత తెలుగుదేశం పార్టీలో చేరారు. కోదాడలోని టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సీనియర్ నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వర రావు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సతీష్‌తో పాటు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గతంలో టిడిపిలో క్రియాశీలకంగా ఉన్న సతీష్, అనివార్య కారణాల వల్ల బిఆర్ఎస్‌లోకి వెళ్లినప్పటికీ, మళ్లీ సొంత పార్టీలోకి రావడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. ఆయన రాకతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం రావడంతో పాటు నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు రాయబారపు ఆశిష్, కొల్లు చంద్రమౌళి, అనిల్, తాడేపల్లి రాము లు పార్టీలో చేరారు. ఈ సమావేశంలో బయ్యా నారాయణ, చాపల శ్రీను కోల్లు నరసయ్య, కోళ్ల వెంకటేశ్వరరావు, కొదటి గురవయ్య, గౌని శ్రీనివాస్, సాతులూరి గురవయ్య, రెడ్డి, శ్రీనివాస పాల్గొన్నారు.

# ఫార్మా పరిశ్రమల్లో వరుస ప్రమాదాలు...అధికారులు కఠిన తనిఖీలు నిర్వహించాలి

### పవన్ కుటుంబానికి 80 లక్షల పరిహారం హామీ

### - సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**



మండలంలోని దోతిగూడెంలో వి.జె సాయి ఫార్మా పరిశ్రమలులో జరిగిన అగ్ని ప్రమాదంలో కార్మికుడు పవన్ మృతి చెందిన ఘటనపై సిఐటియు ఆధ్వర్యంలో పరిశ్రమ గేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం మాట్లాడుతూ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల బృందావన్ ఫార్మా పరిశ్రమలులో జరిగిన అగ్ని ప్రమాదం మరువకముందే మరో ఘటన చోటుచేసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పవన్ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయగా యాజమాన్యం 80 లక్షల పరిహారం, ప్రతినెల 10 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన తనిఖీలు నిర్వహించాలని కోరారు.



# ఘనంగా ఎస్ఆర్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**ఆలేరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**

ఎస్సార్ జూనియర్ కళాశాల ఆలేరు 17 వ వార్షికోత్సవం మరియు వీడ్కోలు పార్టీ స్థానిక పద్మావతి గార్డెన్ లో శనివారం ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బీజన భాస్కర్ బాలమణి వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు మరియు ఇంద్ర ప్రియదర్శిని అవార్డు గ్రహీత ప్రముఖ జర్నలిస్ట్ తిరునగరి శ్రీనివాసు గార్లు హాజరైనారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ కమటం రమేష్ అధ్యక్షతన ప్రతి సంవత్సరం మాదిరిగా విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచాలని క్రమశిక్షణతో మేలుకోవాలని మంచి అలవాటుని అలవర్చుకోవాలని తెలియజేశారు. డాక్టర్ తిన్నగిరి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆలేరు విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారన్నారు ఎస్ ఆర్ జూనియర్ కళాశాల గత 17 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దని ఎన్ని ఇబ్బందులు ఉన్న తక్కువ ఫీజుతో ఎక్కువ మార్కులు కేవలం ఎస్ ఆర్ లోనే సాధ్యమన్నారు. మున్సిపల్ చైర్మన్ భాస్కర్ బాలమణి మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం వినయం విధేయత ఎస్ఆర్ లోనే సాధ్యమని ఆలేరు పట్టణంలో ఉండే విద్యార్థులు ఎస్సార్ కళాశాలని ఆదరించాలన్నారు. వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు మాట్లాడుతూ నేను చదువుకుంటున్నప్పుడు నుండి ఎస్సార్ కు మంచి పేరు ఉందని నాతో పాటు కొంతమంది విద్యార్థులు కూడా ఇక్కడ చదువుకొని అనేక రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు






ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు, వార్డ్ కౌన్సిలర్లు, అధ్యాపకులు సింగం అనిల్ కుమార్, సుక్క కృష్ణ, వెంకటేశం రాజు అలివేలు శ్రవణ్ కుమార్ రెడ్డి సత్యనారాయణ సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలను చెత్తను తొలగించిన ఎన్ఎస్ఎస్ వాలెంటర్స్




**ఆలేరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా ఐదవరోజు శనివారం ప్రైమరీ హెల్త్ సెంటర్ శారాజిపేటలో గ్రామస్తులకు మరియు వాల్టర్స్ కు హెల్త్ క్యాంపులో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వాలంటీర్స్ పిచ్చి మొక్కలను చెత్తను తొలగించారూ. శ్రమదానం చేశారు, ప్రైమరీ సెంటర్ చుట్టూ చెత్తాచెదారం తొలగించారు నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ వాల్ ఇంటర్స్ ను అభినందించారు. గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ నల్లపూలు ముత్యాలు, వాల్ ఇంటర్స్ ఉష ,చైతన్య, నాజియా, అక్షయ, ప్రకృతి, రాజా, సంతోష్ ,సాయి, సౌమ్య, శిరీష ,సౌమ్య ,వర్ష ,ఇర్ఫాన్ ,శివ ,ప్రియ అన్ను అపూర్వ సుకన్య సిరి సంధ్య ,దుర్గ ప్రసాద్ ,దిలీప్ ,కుమార్ ,అనిల్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభ ను వెలికి తీయడంలో గ్రీన్ వుడ్ పాఠశాల ముందుంటుంది

**-మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు**

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**





విద్యార్థుల్లో ప్రతిభ ను వెలికి తీయడంలో గ్రీన్ వుడ్ పాఠశాల ముందుంటుందనీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. శనివారం పట్టణంలోని గ్రీన్ఉడ్ పాఠశాల నందు ఎడ్యుకేషన్ ఫేయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వార్డు కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి,సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్,దొంతి రెడ్డి పద్మ ,యరగాని సుష్మా మురళి, వల్లపుదాసు కృష్ణ, పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధ్యార్థులు అనేక రకాల సైన్స్, విజ్ఞాన సంబంధిత పరికరాలతో ఏర్పాటు చేసిన మోడల్స్ విధ్యార్థు ల్లో విజ్ఞాన పరిజ్ఞానం అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ తుమ్మా లూర్దు మార్రెడ్డి, డైరెక్టర్ సరిత, ప్రిన్సిపల్ రాజ రెడ్డి, గ్రీన్ఉడ్ డే క్యాంపస్ ప్రిన్సిపల్ కృష్ణరావు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# పాలడుగు ఏఎపిసి నూతన చైర్మన్‌గా మిడిదొడ్డి శైలజ

**మోత్కూరు ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం లోనీ పాలడుగు గ్రామంలోని పీఎంఎస్ హెచ్ఆర్ఐ ఎంపీయూపీఎస్ పాఠశాలలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎపిసి (ఎ పి సి) నూతన చైర్మన్‌గా మిడిదొడ్డి శైలజ ని ఏకగ్రీవంగా ఎన్నుకుని బాధ్యతలు అప్పగిస్తూ ఘనంగా స్వాగత సన్మానం చేశారు. నూతన చైర్మన్ శైలజ మాట్లాడుతూ, రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థుల సంఖ్యను 100కు పైగా పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. సమావేశంలో భాగంగా విద్యా బోధనలో వినియోగిస్తున్న వివిధ రకాల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (టిఎల్ఎంఎస్) ను విద్యార్థుల చేత ప్రదర్శింపజేసి, వారి ప్రతిభను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు వివరాలు అందించి, తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు, ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు, ఏఎపిసి మాజీ చైర్మన్ పబ్బు అరుణ, ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ విద్యాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.




# ఫిబ్రవరి 27 సభను జయప్రదం చేయాలి - పగడాల శివ పిలుపు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)

కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ కోరారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా ప్రజా హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు యాదవ్, పోతగల బాలయ్య, పాండు, మోజు తదితరులు పాల్గొన్నారు.



# అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం కృషి: ఏఈ



**నాంపల్లి, ఫిబ్రవరి,21(ప్రజా జ్యోతి):**

అంతరాయం లేని విద్యుత్తు సరఫరా కోసం కృషి చేస్తామని నాంపల్లి మండల ఏఈ శివప్రసాద్రెడ్డి అన్నారు. శనివారము మండలంలోని తుమ్మలపల్లి లో సిబ్బందితో ఆయన పర్యటించారు. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటం వల్ల గాలికి తగిలి ఫీజులు పోతున్నాయని సర్పంచ్ ఆకిటి ప్రమీల మహేష్ ఏఈకి చూపించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్న కాలనీలో విద్యుత్తు సరఫరా కోసం స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు అందిస్తామన్నారు. మొత్తం గ్రామంలో 30 విద్యుత్ స్తంభాలు 25 కెవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్నారు.ట్రాన్స్ఫార్మర్లకు మైనర్ రిపేర్లు చేసి విద్యుత్తు సరఫరాలో హెచ్చు తగ్గులను నియంత్రించి స్థిరమైన విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. ఉపకేంద్రాల సామర్థ్యము పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి లో సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామని ఏఈ తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది సుధాకర్, తోషణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**చండూర్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు**

**చండూరు, ఫిబ్రవరి,21(ప్రజా జ్యోతి):**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి మండల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి 50 ఏళ్ల పైబడిన వారు ఆధార్ కార్డు తో పాటు ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలని, గతంలో మీరు వాడుతున్న మందుల చీటీని తీసుకొని హాజరు కావాలని కోరారు. కంటి శుక్ల ఆపరేషన్ అవసరం ఉన్నవారిని హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తామని చెప్పారు.






# ఆశ వర్కర్ల వేతనం రూ.26 వేలకు పెంచాలి

నాంపల్లి,ఫిబ్రవరి,21(ప్రజాజ్యోతి): ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న నిర్వహించే చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లటానికి అనుమతి ఇవ్వాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి పిహెచ్సిలో వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ... ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం రూ. 26,000 ఇవ్వాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించాలి. ధర్నాకు వెళ్లే తమను అడ్డుకోవద్దని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, రేణుక, జ్యోతి, అండాలు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# వేదమంత్రాలతో రుద్రాభిషేకం... ముక్తాపూర్ లో వైభవంగా రథయాత్ర

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ బసవలింగేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అపూర్వ భక్తి శ్రద్ధల మధ్య



వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం మంగళవాయిద్యాల నాదంతో మార్మోగుతూ, భక్తుల హరినామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం నిర్వహించిన రుద్రాభిషేకం ఘనంగా జరిగింది. వైస్ చైర్మన్



కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, 2వ వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి ధర్మపత్ని లింగమణి, 3వ వార్డు కౌన్సిలర్ రావుల జంగయ్య ధర్మపత్ని లక్ష్మి, మాజీ వార్డు సభ్యులు బండారు ప్రకాష్ ధర్మపత్ని సంగీత తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన రుద్రాభిషేకం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. అనంతరం స్వామివారి రథోత్సవం గ్రామ వీధుల్లో ఘనంగా జరిగింది. భక్తులు “హర హర మహాదేవ” నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవరచుకొని మానసిక ప్రశాంతతను పొందాలని కోరారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ధర్మకర్తలు కర్నాటి పురుషోత్తం, జక్కి రామచంద్రం, సిద్దగోని మహేష్, వీరేందర్రెడ్డి, ప్రేమ్ కుమార్, పాండు, యాదగిరి, పావని భూషణ్, ప్రభాకర్, యాదయ్య, లక్ష్మణ్, ఉత్సవ కమిటీ సభ్యులు రుద్ర బాలారాజ్, రావుల భాస్కర్, కొండమడుగు చంద్రయ్య, గోదాసు శ్రీను, మైల శ్రీను, నాగెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 72వ సీనియర్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట క్రీడాకారుల ఎంపిక

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

కోదాడగుజరాత్ రాష్ట్రంలో ఫిబ్రవరి 23 నుండి 27 వరకు నిర్వహించనున్న 72వ సీనియర్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా క్రీడాకారులు నవీన్, సాయిచరణ్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఎంపికయ్యారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి నామా నరసింహారావు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా నుండి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించడం గర్వకారణమని పేర్కొన్నారు.

అదేవిధంగా క్రీడాకారుల ఎంపికకు సహకరించిన రాష్ట్ర కబడ్డీ పెద్దలు కాసాని వీరేష్, మద్ది మహేందర్ రెడ్డి లకు జిల్లా అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభ చాటుకుని జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# రైతులకు యూరియా బస్తాలు ఇవ్వడం చేతకాని దద్దమ్మ సర్కార్ ..రాపోలు నవీన్ కుమార్

## వినూత్న రీతిలో ఉరి వేసుకొని నిరసన తెలిపిన నాయకులు రైతులు



**పాలకవీడు, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండల కేంద్రం నందు పి ఎ సి ఎస్ ముందు యూరియా యాప్ కి నిరసన గా వినూత్న రీతిలో రైతులుతో కలిసి ఉరి వేసుకొని నిరసన తెలిపిన బిఆర్యస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా ఇవ్వలేక తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు యాప్ పేరుతో సరికొత్త డ్రామాకు తెరలేపింది అని,రెండేండ్లుగా యూరియా కోసం ఎరువుల కేంద్రాల వద్ద రాత్రి పగలు, తిండీ తిప్పలు లేకుండా గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు పడుతున్నరు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం యూరియా కొరతను కప్పిపుచ్చుకునేందుకు, రైతుల క్యూలు కనిపించకుండా చేసేందుకు యాప్ పేరుతో కొత్త డ్రామాకు తెరలేపింది. రైతులకు యూరియా బస్తాలు కూడా సరఫరా చేయడం చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ సర్కార్ వెంటనే ఈ యాప్ నీ తొలగించి రైతులకు సకాలంలో యూరియా నీ సప్లై చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్, పోతుగంటి మధు, నాగార్జున,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న పండుగ వేడుకలు

**ఆలేరు ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో మల్లన్న పండుగ వేడుకలను ఒగ్గు రమేష్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి నీళ్లు పోసి పూజలు చేశారు. అనంతరం మల్లన్నకు బోనాలు సమర్పించి నైవేద్యం అందించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ దయాకర్, మహేందర్, మహిళలు కుటుంబ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు




# దోమల మందు పిచికారిని ప్రారంభించిన నూతన మున్సిపాలిటీ పాలకవర్గం




ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, జిల్లా ధనమ్మ శ్రీనివాసులు, సాయిరాం,అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చండూరు ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి)**

చండూరు మున్సిపాలిటీలో దోమల బెడదను అరికట్టేందుకు, అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయుటకు నిర్ణయించి నూతన మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వార్డులలో ప్రజలు మురుగు కాలువలను సక్రమంగా వినియోగించుకోవాలని, ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలని, చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు, నీటి పాత్రలు, చెట్ల ఆకులు, కిటికీల సన్ షేడ్ లు, కూలర్లలో నిల్వ ఉన్న నీళ్లు తీసి వేయడంతో నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ప్రభుత్వ భవనాలను మండల కేంద్రంలోనే నిర్మించాలి.



**నాగారం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి.**

మండల కేంద్రంలోనే ప్రభుత్వ భవన నిర్మాణాలను చేపట్టాలని అఖిల పక్షాల ఆధ్వర్యంలో మూడో రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ స్థానిక తుంగతుర్తి శాసనసభలు మందల సామెల్ కుట్రపూరితంగానే నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాలను పక్క గ్రామ పంచాయతీ అయినా నాగారం బంగ్లాకు మార్చాలని చూస్తున్నారని అన్నారు.నా అమ్మమ్మ ఊరు మా ఊరు నేను పుట్టిన ఊరు నాగారమే అని నా మాయిముంత ఇక్కడనే ఉందని స్థానిక ఎన్నికల సందర్భంగా నాగారం గ్రామాన్ని దత్తత తీసుకుంటా అని అని చెప్పి మొసలి కన్నీరు కార్చి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. మండల కేంద్రం నుండి భవనాలను వేరే చోటుకు మార్చినట్లయితే ఆత్మబలిదానానికైనా తాము వెనుకాడ బోమని ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు అన్నారు.ఈ దీక్ష కార్యక్రమంలో నాగారం గ్రామ ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్,మండల జేఏసీ నాయకులు చిప్పలపల్లి నాగార్జున్, బిఆర్ఎస్ నాయకులు మురళి,బిఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిప్పలపల్లి పండు,విక్రమ్ మహేష్,యాదగిరి, కన్నెబోయిన అవిలయ్య, సంతు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం.

**నాగారం ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు మండల ఎస్సై చిరంజీవి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలని ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు, సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదివే శరణ్యమని చదివే జీవితానికి మంచి విలువనిస్తుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలరాజు,సోమసుందర్,రవి, లింగరాజు,కృష్ణ,నాగరాజు, వీరన్న,అశోక్,లింగయ్య, మహేష్,కలింగయ్య,పిడి మహేష్,శ్రావణ్,వెంకన్న, నరేష్,సాయిరాం,సాధన, రాధా,విజయలక్ష్మి,హసీనా, సుమారాణి,వెంకటరమణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చల్లూరు లో మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన



రాజాపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి )

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో మహిళా సంఘం భవనం కోసం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పది లక్షల రూపాయల వ్యయంతో నిధులు మంజూరు చేయగా శనివారం సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య మాట్లాడుతూ, గ్రామ మహిళల విన్నపాన్ని మన్నించి వెంటనే భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొంత సుధాకర్ తో పాటు వార్డు సభ్యులు గుంటి భాగ్య కృష్ణ, బైకాని కావ్య కంకయ్య, గణపురం శ్రీకాంత్, సొల్లేటి కవిత స్వామి, భీమగాని కవిత కృష్ణ, మహేశ్వరం మాధురి సుధాకర్, ఐడే రాజు, గంగు రాజిరెడ్డి, ఎస్.కె. మీరా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యూరియా కొరత పై ధర్నా

రాజాపేట, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి )

రాజాపేట మండలంలో రైతన్నలకు యూరియా కొరత పై సోమవారం నాడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు రాజాపేట లో పెద్ద ఎత్తున ధర్నా చేయనున్నట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో వచ్చి రైతుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టిఆర్ఎస్ కుటుంబ సభ్యులను, టిఆర్ఎస్ అన్ని విభాగాల అధ్యక్షులు కార్యదర్శులను, మాజీ డైరెక్టర్లు ప్రస్తుత డైరెక్టర్లు సర్పంచులు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా అధ్యక్షురాలు అన్ని విభాగాల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల సంఘం చైర్మన్ లు, స్వచ్ఛంద సంస్థ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రైతా రైతన్నకు మద్దతుగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్ రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ప్రజా ప్రతినిధుల




ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మెలుగు సోమలింగం, మాజీ సర్పంచి కర్ల కర్ణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బ్రాహ్మణ వెల్లెంలలో బాల్యవివాహాలపై అవగాహన

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి ): మండలంలోని బ్రాహ్మణ వెల్లంల జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో బేటీ పడావోకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బాలికలకు బాల్య వివాహాల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు . ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపించిన బాలికలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ వెల్లం ఎంఈఓ నరసింహా సార్ గారు మరియు ఉపాధ్యాయులు నార్కెట్ పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ రాములు. సూపర్వైజర్ సరిత ఎం ఎస్ కె శ్రీదేవి. అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నా



# ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించిన తొలి మలి దశ ఉద్యమకారుడు వంచ వీరారెడ్డి



రాజాపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ) హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ పురిటిగడ్డ ను తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు వంచ వీరారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నాటి తెలంగాణ ఉద్యమం యాది కొచ్చి విలేకరులకు వివరించాడు. ఆడుతూ పాడుతూ చదువుకునే సమయంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 69 ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న రోజులవి. ఆరోజు నాకు యాది కొచ్చింది. ఆనాటి ఉద్యమాన్ని యాది చేసుకుంటూ గత స్మృతుల గుర్తుగా ఈరోజు ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించాను. నా మదిలో పదిలంగా ఉన్న 69 ఉద్యమం గుర్తుకు వచ్చాయి. నేను యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన వంచ వీరారెడ్డి ని. అప్పుడు నా వయస్సు 15 ఏండ్లు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ఎగిసిపడుతుంది. ఎక్కడ చూసినా ఉద్యమాలతో పల్లె నుంచి పట్నం దాకా హోరెత్తింది. ఆ ఉద్యమానికి నాతోపాటు మరికొంతమంది విద్యార్థులు ఆకర్షితులమయ్యాము. చదువులు సైతం పక్కన పెట్టి స్వరాష్ట్ర సాధన ఉద్యమ పిలుపునందుకొని నా వంతుగా నేను ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాను. మా గ్రామం నుంచి రాయగిరి, భువనగిరి పట్టణాలకు చేరుకొని రైలు ఎక్కి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి కాలినడకన ఉస్మానియా యూనివర్సిటీ చేరుకునే వాళ్ళం. ఉద్యమాన్ని చూస్తే మరుగుతున్న రక్తంతో ఉరకలేసే వయసుతో జై తెలంగాణ జై జై తెలంగాణ నినాదించాం. ఒకవైపు విద్యార్థులు పోలీసుల లాఠీ దెబ్బలకు గురైన ఉద్యమాన్ని వీడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవుతుందన్న సమయంలో కొంతమంది ఆంధ్ర నాయకుల కుట్రలతో రాష్ట్ర అవతరణ నిలిచిపోయింది. అప్పుడు మా మనసు కలత చెంది ఎంతో విచారణ చెందం. తిరిగి తెలంగాణ ప్రజలకు దేవుడు రూపంలో వచ్చిన కేసీఆర్ తో పోరాటం మొదలై, మలిదశ ఉద్యమంలో కల నెరవేరింది. స్వరాష్ట్ర ఆకాంక్ష నాతోపాటు తెలంగాణ ప్రజలు ఆనందంగా ఉన్నామని గుర్తు చేశారు.

# వేదాంతు హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)




నల్గొండ పట్టణ కేంద్రంలో శనివారం ప్రిన్సిపల్ శోభన్ అధ్యక్షతన వార్షికోత్సవ మహోత్సవం ఆర్య సమాజ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ శివరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ. ప్రథమ గురువులు తల్లిదండ్రులే, విద్యార్థుల ఆసక్తి గల రంగంలో రాణించాలని, ఆటపాటల ద్వారా డూయింగ్ బై లెర్నింగ్ అనే పద్ధతి ద్వారా సృజనాత్మకతను, వారి నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ వార్షికోత్సవ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి చదువులు ఆపాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థితిలో ఉండాలని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని, దేశ సేవలో నిమగ్నం కావాలని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి కత్తుల అరుంధతి మాట్లాడారు విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, మంచి ఉత్తీర్ణత సాధించి వేదాంత హై స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

వేములపల్లి ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):-

శనివారం వేములపల్లి మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. మండల కేంద్రంలో గల సహకార కేంద్ర బ్యాంకు ముందున్న హైవేపై రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని యాప్ విదానాన్ని ఎత్తివేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కావలసినంత





యూరియా సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోయి రైతుల ఇబ్బందులు గురవుతున్నారని అక్కడ ప్రజలు వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం సరిపడ యూరియా పాత పద్ధతిలో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అరగంటసేపు రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి పోలీసులు వచ్చి రైతులకు నచ్చజెప్పి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది.

# ' అమ్మ 'లాగే.. మాతృబాష ను గౌరవించాలి...!

## - ఎం ఇ ఓ ధర్మా నాయక్



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 21, ( ప్రజాజ్యోతి ):**

కన్నతల్లి లాగే మాతృభాషను కూడా గౌరవించాలని మండల విద్యాధికారిధర్మానాయక్ అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం యుపిఎస్ గాంధీపార్కు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందరూ కూడా తమ తమ మాతృభాషల్లోమాట్లాడాలని మాతృభాషలోనే సంతృప్తిగా అర్థమయి మిగతా భాషలో ఉన్న భావాన్ని కూడా నేర్చుకోవడానికిఅవకాశం ఉంటుందని,అదేవిధంగా పాఠశాలలో ప్రతి ఒక్కరూ మాతృభాషలో మాట్లాడి శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగావిద్యార్థులకు పుస్తకాలనుబహుమతులుగా అందజేశారు ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ మాతృభాష అనేది అమ్మ భాషగా పేర్కొనుచూ, తల్లిని ఏ విధంగా గౌరవిస్తామో అదేవిధంగా మాతృభాషను కూడా గౌరవించి అందరూ నిత్యం మాతృభాషలో మాట్లాడాలని తెలియజేశారు.తెలుగులో కవితలు పద్యాలు చదివిన వారికి పుస్తకాలనుబహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కురువ,తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతి,ఉపాధ్యాయులు ప్రవీణ్ ,రామిరెడ్డి ,ఎలీషా, రమేష్,పద్మ ,రజిత, సరిత ,సైదులు, వెంకన్న ,సంధ్య ,కిరణ్ ,నాగమణి తదితరలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి ,,సర్పంచ్ జయకుమార్



**నూతనకల్..ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెంకేపల్లి సర్పంచ్ ఇమ్మడి జయకుమార్ అన్నారు. శనివారం ఉపాధి హామీ నిధులనుండి రూ. ఐదు 5 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంట బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తొణుకునూరి సైదులు గౌడ్ కుంట్ల చంద్రారెడ్డి పాల్వాయి నాగయ్య అనిత పవన్ రెడ్డి మెట్టు అనంతరెడ్డి పాల్వాయి వీరస్వామి లింగయ్య రమేష్ వెంకన్న గంగాధరి లక్ష్మికాంత్ పాల్వాయి వెంకటయ్య నాగయ్య నాగార్జున తదితరులున్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద దురాగాతాలను ఎండగట్టాలి

### సామ్రాజ్యవాదం పై ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు తీవ్రతరం చేయాలి

### అమెరికాకు సాగిలాపడే విధంగా పాలన కొనసాగిస్తున్న మోడీ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):**

ప్రపంచంలో ఆధిపత్యం పేరుతో అమెరికా సామ్రాజ్యవాదం చేస్తున్న దురాగాతాలను ఎండగట్టాలని, సామ్రాజ్యవాదం పై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. ఈరోజు రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం పుస్తకాన్ని సామూహిక పఠనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దోపిడిని కొనసాగించేందుకు అమెరికా అంతర్జాతీయ మానవ హక్కులను,న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తుందన్నారు. గతంలో ఇజ్రాయిల్ ను ప్రోత్సహించి పాలస్తీనా పై దాడులు చేసి మానవ హననం చేసిందన్నారు. సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరిస్తూ తమ ఆధిపత్యానికి అడ్డు వస్తారని పేరుతో సోషలిస్టు దేశాలపై దాడులకు పాల్పడుతుందన్నారు.మాదకద్రవ్యాల ముఠాలతో సంబంధాలు ఉన్నాయని పేరుతో వెనిజులా అధ్యక్షుడిని అర్ధరాత్రి కిడ్నాప్ చేసి జైల్లో నిర్బంధించడం దుర్మార్గమన్నారు. నిజంగా మాదకద్రవ్యాల ముఠాలను అంతం చేయాలని ఆలోచన ఉంటే మెక్సికో కొలంబియా ఈక్వేడర్ లాంటి మాదక ద్రవ్యాల ముఠాలు ప్రపంచంలో చెలరేగిపోతుంటే వాటికి అమెరికా అండగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. వెనిజులా దేశంలో అత్యధిక భాగం లభ్యమవుతున్న చమురు నిల్వలపై ఆధిపత్యం చెలాయించేందుకే మధురోను అరెస్టు చేసి జైల్లో పెట్టారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలను ఆ దేశానికి సంబంధించిన ఫెడరల్ కోర్టు తప్పు పట్టిందని గుర్తు చేశారు.వసూలు చేసిన సుంకాలను ఆయా దేశాలకే తిరిగి చెల్లించాలని తీర్పు ఇవ్వడం ట్రంప్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాలపై గాని అక్రమంగా కిడ్నాప్ చేసి జైల్లో పెట్టిన విషయంలో కానీ దేశ ప్రధాని మోడీ స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు ప్రపంచ దేశాలన్నీ మధురో అరెస్టు పట్ల ముక్తకంఠంతో ఖండిస్తే మోడీ కనీసం నోరు కూడా మెదపలేదన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి సాగిలబడే విధంగా దేశంలో మాత్రం కొనసాగుతుందని ఉన్నారు. అమెరికాలో ఉత్పత్తి అవుతున్న పౌల్ట్రీ,పాడి ఉత్పత్తులను అధికంగా దిగుమతి చేసుకోవాలని ఆంక్షలు విధించిన అమెరికాకు మోడీ వత్తాసు పలకడం దుర్మార్గం అన్నారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్న అమెరికా సామ్రాజవాదం పై ప్రజలందరినీ చైతన్యం చేసి పోరాటాలు ఉదురుతో చేయాలని పిలుపునిచ్చారు. పాలస్తీనా,వెనిజులా దేశాల ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న మేకరబోయిన శేఖర్ మధ్యల జ్యోతి కొప్పుల రజిత వీరబోయిన రవి ధనియాకుల శ్రీకాంత్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల కార్యదర్శి అవిరే అప్పయ్య సిపిఎం జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య,మేకనబోయిన సైదమ్మ,చెరుకు సత్యం,బోళ్ల వెంకటరెడ్డి,మండల్ రెడ్డి వెంకటరెడ్డి,దండా శ్రీనివాస్ రెడ్డి, సైదులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'స్కిల్-స్ప్రింట్ 2.0'

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 24 గంటల 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్ శనివారం ముగిసింది. సీఎస్ఈ, పలు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో 'సస్టైనబిలిటీ ఒ ఎన్విరాన్మెంట్' అంశంపై విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. గ్లోబల్ డేటా కంపెనీ ప్రతినిధులు టెర్నినల్ ఎవాల్యూయేటర్లుగా పాల్గొని ప్రాజెక్టులను పరిశీలించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయబడ్డాయి. డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు విద్యార్థులు తమ ఐడియాలను స్టార్టప్‌గా మార్చి సామాజిక ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి




చేసుకోవాలని సూచించారు. అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచేలా, సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపేలా ప్రోత్సహించారు.

# వేములపల్లి మండల బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

**వేములపల్లి ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి):-**

శనివారం వేములపల్లి మండలంలో ని బిజెపి నాయకులను తెల్లవారుజామున పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు. మండలం లో యూరియా కొరతపై మరియు ఎఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రపంచ దేశాల ముందు భారత్ అవమానపడేలా చేసిన కార్యక్రమానికి నిరసనగా శనివారం గాంధీ భవన్ ముట్టడికి బిజెపి పిలుపునివ్వడం జరిగింది. గాంధీభవన్ ముట్టడికి వెళ్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు అని రాష్ట్ర ప్రభుత్వం యూరియాను అందించడంలో పూర్తిగా విఫలం చెందింది అని దేశ ప్రధాని మోడీ గారిని అవమానపరిచే విధంగా, ప్రపంచ దేశాల ముందు కాంగ్రెస్ నాయకులు చేసిన తీరు దురదృష్టకరమని కాంగ్రెస్ నాయకులు దేశ అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారని ఏం చేయాలో తెలవక దేశ ప్రధానిని దేశాన్ని అవమానపరిచే విధంగా ప్రపంచ దేశాల ముందు సిగ్గుమాలిన చర్యలకు దిగిందని ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, బిజెపి యువ నాయకులు నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, సతీష్, శివ ఉన్నారు.




# బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**నూతనకల్..ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

నూతనకల్ మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న తండ్రి బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. శనివారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ మిర్యాల గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మద్దిరాల మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఎస్ఏ రజాక్ మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ బత్తుల సాయిల్ గౌడ్ జక్కి పరమేష్ సర్పంచులు గాడుదుల లింగరాజు యాదవ్ మహేశ్వరం మల్లికార్జున్ జటంగి సరిత కృష్ణ యాదవ్ నాయకులు రేసు వెంకటేశ్వర్లు బత్తుల విద్యాసాగర్ కనకటి మహేష్ బండి అనిల్ మన్నెం సైదులు రమేష్ కనకటి లింగన్న మహేష్ కాట్ల యాకన్న మధు తదితరులున్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా మైత్రి మైదానంలో గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రి మైదానం నుండి +వీ= కన్వెన్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు , వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ వినాయక రెడ్డి, లల్లు నాయక్, పిపి రాథోడ్, గూడెం మధు, విజయ్, యాదగిరి యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బంజారా సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత మరియు వీూ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తు ల స్వీకరణ....

టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో˜ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 91822 20112 లో సంప్రదించాలని కోరారు.

# అర్రైవ్ అలైవ్ తో ట్రాఫిక్ చైతన్యం

ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అర్రైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా చేసిన సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఒక సరికొత్త శ్రీకారానికి పలువురు కంటెంట్ క్రియేటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నిబంధనలపై ఆసక్తికరమైన వీడియోలు రూపొందించారు. దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తించి, స్థానిక సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు మరియు కంటెంట్ క్రియేటర్స్ సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించే విధముగా , ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించేలా చిన్న చిన్న వీడియోలు సోషల్ మీడియాలో వీడియోలు రూపొందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోరి మరిన్ని డిజిటల్ క్రియేటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కోరారు. మీరు కూడా ఈ సామాజిక బాధ్యతలో పాలుపంచుకోవాలనుకుంటే సైబర్ క్రైమ్, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నియమాలపై ఒక ఇన్ స్టాగ్రామ్ వీడియో రూపొందించండి. ఆ వీడియోను ఇన్స్టాగ్రామ్ లో మీ ఖాతాలో అప్లోడ్ చేస్తూ ను ట్యాగ్ చేయండి.మా అధికారిక ఖాతాతో కోలబ్ రిక్వెస్ట్ పంపండి. మెరుగైన, సురక్షితమైన సిద్దిపేట నిర్మాణంలో మీ వంతు సహకారం అందించండి.సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమకు ఉన్న ఫాలోయింగ్ను బాధ్యతాయుతంగా వాడుతూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కోరారు.

# మృతురాలి కుటుంబానికి రూ. 5000 /- ఆర్థిక సహాయం

**చండూరు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామం లోని ఎస్సీ కాలనిలో గంటేకంపు యాదమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కస్తాల గ్రామ మాజీ సర్పంచులు నాతల అంజిరెడ్డి బొమ్మరబోయిన సైదులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారపు మల్లయ్య ఆకారపు వెంకన్న గంటేకంపు యాకోబు రవికాంత్ రాములు దేవయ్య కిరణ్ రమేష్ రాజు ప్రశాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి



కుటుంబానికి 5,000/- ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. అనంతరం గంటేకంపు యాదమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.